RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :342 గురువారం , ఏప్రిల్ 9 , 2026, పేజీలు -20 వెల :5/-

## మంత్రుల పై బురదజల్లడమే
# బిఆర్ఎస్ పని



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. - మిగతా2లో

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి
## భారత ప్రజలకు కేంద్రం అడ్వైజరీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. - మిగతా2లో

## ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. - మిగతా2లో

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యం పై ఉత్కంఠ




తెలంగాణ పత్రిక ప్రతినిధి :
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పై హైకోర్టు - మిగతా2లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా - మిగతా2లో

## కాళేశ్వరం మోటర్లను దెబ్బ తీసే కుట్రలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, - మిగతా2లో

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం
## జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని - మిగతా2లో

## కాలుష్య కాసారంగా బంజారా లేక్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ - మిగతా2లో

## యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
ఇరాన్ పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరో వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు - మిగతా2లో

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరి కాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద - మిగతా2లో

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు
## జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమకారులు - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

-మొదటిపేజీ తరువాయి

అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది.ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది.అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకు నేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా పర్మీషన్ తీసుకోకుండా అంతర్జాతీయసరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్,ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మాను కోవాలని సూచించారు.ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతుల కు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

-మొదటిపేజీ తరువాయి

ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. హెచ్‌పీసీఎల్ రిఫైనరీ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమ య్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమ య్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడు తోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది.

# మంత్రుల పై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

-మొదటిపేజీ తరువాయి

భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీం కోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం పై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యం పై ఉత్కంఠ

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ పక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హేట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

-మొదటిపేజీ తరువాయి

బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు.

## కాలుష్య కాసారంగా బంజారా లేక్

-మొదటిపేజీ తరువాయి

బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయి లో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.నాలాలు మూసివేసే నిర్మాణాల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మర్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని. ఆక్రమణ దారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, కాలువల పై పూర్తి స్థాయి డేటా సేకరణకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రంగనాథ్.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

## ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఉప్పునూతుల శంకర్ జీ

ఆత్మకూరు, ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)

ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 17న ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని భక్తులు, హిందూ సమాజం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఉప్పునూతుల శంకర్ జి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ జి మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌లోని పురాణపీఠం అనంత సాహితీ ఆశ్రమం స్వామి అనంతానంద భారతి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత ప్రచార ప్రభు కుమార్, రాష్ట్ర సేవిక సమితి జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. వారి ఉపన్యాసాలు హిందూ ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. సమ్మేళనంలో గోపూజ, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కామారం, చౌల్లపెల్లి, నీరుకుల్ల, పెంచికలపేట తదితర గ్రామాల నుండి భక్తులు, హిందూ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు టింగిలికారీ సత్యనారాయణ, కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొంకీసు సాంబరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాదం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగబండి శివప్రసాద్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ కందగట్ల విజయకుమార్, వికాస తరంగిణి ఇంచార్జ్ పోలు రాజేష్ కుమార్, ఉప కోశాధికారి కపిల్, శివాజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఎరుకొండ రవీందర్ గౌడ్, ఆర్ఎస్ఎస్ కళాశాల ప్రముఖ సాయిసేన్, రాజ్ కుమార్, ఉప్పునూతుల శ్రీనివాస్, మేకల మల్లయ్య, కట్కూరి కృష్ణారెడ్డి, తాళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# దిశాకమిటీ జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దంపేట ఏప్రిల్ 8

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జిల్లా స్థాయి దిశాకమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా దిశాకమిటీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షత వహించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు విధానం వాటి ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు అభివృద్ధి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న కేంద్ర పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో రహదారులు తాగునీరు గృహనిర్మాణం విద్య వైద్య సదుపాయాల అభివృద్ధి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులను కోరారు పోడు భూముల సమస్యలు విద్యుత్ సమస్యల పరిష్కారం ఆరోగ్యం తదితర అంశాలను ప్రస్తావించారు ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకం పారదర్శకంగా వేగంగా అమలు చేసేందుకు అధికారులు సహకరించాలని కోరారు.




# హిందూ సమ్మేళన కరపత్రం విడుదల

**–హనుమాన్ హిందూ సమ్మేళన అధ్యక్షులు రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయంలో హనుమాన్ హిందూ సమ్మేళనం అధ్యక్షులు రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న ఉదయం 10 గంటలకు నాగంపేట గ్రామంలోని రెడ్డి సంఘం హాల్ లో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో నాగంపేట, గోరింటాల, గజ సింగవరం, లింగాపూర్, మల్లుపల్లి, ,గ్రామాల హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు ఈ సమ్మేళనంలో గోపూజ కార్యక్రమం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలుపుతూ హిందూ ఐక్యత కోసం ఏర్పాటుచేసిన ఇట్టి కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కరపత్ర ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో విరాట్ హిందూ కమిటీ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సూచనలు

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 8



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అనుసరించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం, నియమిత పరీక్షలు, ప్రసవానికి ముందస్తు ఏర్పాట్లపై వైద్యులు సలహాలు సూచనలు చేశారు. గర్భధారణ సమయంలో తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు.సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీ మహిళలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి,శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సుజాత, జైపాల్ రెడ్డి, సూపరింటెంట్ కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బా పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా జరపాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8.



కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం ఆదేశాల మేరకు, ఎస్ఓ టు జిఎం కోటి రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా యాజమాన్యం ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను సార్థకంగా, ప్రేరణాత్మకంగా నిర్వహించేందుకు చేపట్టవలసిన కార్యాచరణపై లైజన్ ఆఫీసర్లు, బిసి ఓబిసి సభ్యులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు, అవసరమైన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ విధానం, వేదిక ఏర్పాటు, అతిథుల ఆహ్వానం, సభా నిర్వహణ, పాల్గొనే అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే కార్యక్రమం ద్వారా మహాత్మా పూలే సామాజిక సంస్కరణల సందేశం ప్రజల్లో విస్తరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జిఎం శ్రీ కోటి రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. మహాత్మా పూలే సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం వంటి మహోన్నత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం కోటి రెడ్డి ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు , ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, లైజన్ ఆఫీసర్ బి. అనంత రామయ్య డివైఎస్ఈ ( సివిల్) కె. రాజా రామ్, ఎస్. షకినాల సమ్మయ్య, సనబోయిన శ్రీనివాస్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 8



తెలంగాణ సాఫ్ట్ బాల్ క్రికెట్ అసోసియేషన్ తరపున రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో నిర్వహించే సాఫ్ట్ బాల్ క్రికెట్ పోటీలకు కోరుట్ల గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అలాగే గుమ్లాపూర్ గ్రామానికి చెందిన అల్లగట్ట చరణ్ చిన్నతనం నుండే క్రికెట్ మీద ఆసక్తి కనబరిచేవాడు జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రోత్సహించిన గౌతమ్ మోడల్ స్కూల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల



ఊర్కొండ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధిని నివారించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం, వైద్యాధికారి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రైతులు తమ పశువులను తీసుకొచ్చి వ్యాక్సినేషన్ టీకాలు వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ శ్రీశైలంతో పాటు ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్స్ చెదురుపల్లి విజయ్ కుమార్ మామిడి లక్ష్మి గ్రామ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి ,రామ్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి , శ్రీను, కృష్ణయ్య, చిన్న, యాదయ్య, కమల, పశువైద్య సిబ్బంది గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

## నీటి కొరత రాకుండా నూతన బోరు మోటర్ ఏర్పాటు



ఊర్కొండ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ప్రజా అవసరాల మేరకు ప్రజలకు నీటి వసతిని కల్పించాలని గ్రామంలో నీటి సమస్యను తెలుసుకున్న నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం ఆధ్వర్యంలో కొత్త బోర్ మోటార్ ను కొనుగోలు చేశారు. నూతనంగా కొనుగోలు చేసిన మోటార్‌ను బుధవారం అమర్చారు. తాము కోరగానే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కి గ్రామవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,వార్డు మెంబర్స్ చెదురుపల్లి విజయ్ కుమార్ రామ సీనియర్ నాయకులు వీరెడ్డీ వెంకట్ రెడ్డి తిరుపతి రెడ్డి, రేషన్ డీలర్ చెదురుపల్లి నరసింహ,శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, లింగారెడ్డి, రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రఘు మారెడ్డి, సీతమ్మ , ఉపాధి మేటు లావణ్య, గ్రామస్తులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



ఊర్కొండ ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు.ఈ శిబిరంలో ఎంబిబిఎస్ డాక్టర్ శ్రావంతి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు సూచించారు. నర్స్ వరలక్ష్మి మరియు ఆశా వర్కర్ చెన్నమ్మ శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు.ఈ సందర్భంగా సర్పంచ్ వినిత ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం మనందరి బాధ్యత అని, ఇలాంటి వైద్య శిబిరాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్ మరియు వార్డు సభ్యులు నితీష్, శివ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు మెగా జాబ్ మేళా



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కెరీర్ గైడ్ అండ్ సెల్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నేడు ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుందని ఈ జాబ్ మేళాకు హాజరయ్యేవారు తమకు ఉన్నటువంటి సర్టిఫికెట్లతోని హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి తెలిపారు మరిన్ని వివరాల కోసం కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ 9491598584 ను సంప్రదించాలని కోరారు ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు ఆధార్ కార్డు, 3 ఫొటోస్,2 సెట్స్ జిరాక్స్ సర్టిఫికెట్స్ ను తీసుకొని రావాలని తెలిపారు.

# సురక్షిత మాతృత్వ దినోత్సవం విజయవంతం



కొత్తగూడెం, ఏప్రిల్ 08(తెలంగాణ పత్రిక)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రామవరం మాతా శిశు కేంద్రంలో సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు కేంద్ర సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, బోధకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు, అలాగే జిల్లాలోని పలు మండలాల నుండి వచ్చిన గర్భిణీలు మరియు ప్రసవానంతర తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భధారణ ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవ సమయంలో పాటించాల్సిన విధానాలు, ప్రసవానంతర సంరక్షణ, గర్భంలో శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రాముఖ్యత, బాలికల సంరక్షణ--విద్య ప్రోత్సాహక పథకం, తల్లి ఆరోగ్యం మరియు పోషణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కొత్తగూడెం అధికారి, మాతా శిశు కేంద్ర ప్రసూతి వైద్య విభాగ అధిపతి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రధానాచార్యులు, నర్సింగ్ పరిపాలకులు, తల్లి శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారులు మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లి మరియు శిశు ఆరోగ్యం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పురోగతి సాధించబడిందని అధికారులు తెలిపారు. మంచి పాల్గొనంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఇస్కాన్ సైబరాబాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బ్రేక్‌ఫాస్ట్ సేవ ప్రారంభం



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి , ఏప్రిల్ 08,(తెలంగాణ పత్రిక)

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇస్కాన్ సైబరాబాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత బ్రేక్‌ఫాస్ట్ సేవ ప్రారంభమైంది. గోపనపల్లి రంగనాథ స్వామి ఆలయం సమీపంలోని ఇస్కాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సేవను గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రస్ట్ సేవలు అమోఘమని, పేదల ఆకలి తీర్చడమే వీరి ప్రధాన ధ్యేయమని తెలిపారు. అనేక ప్రాంతాల్లో అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత బ్రేక్‌ఫాస్ట్ సేవ ద్వారా భక్తులు, స్థానిక ప్రజలు, అవసరమైన వారికి పోషకాహారం అందించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించి ఎక్కువ మందికి చేరవేసేలా చర్యలు తీసుకుంటామని ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సేవ వల్ల అనేకమంది ఆకలి బాధలు తీరుతాయని, అందుకు ట్రస్ట్‌ను అభినందించారు. స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 8



జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని సమగ్రంగా ఆరా తీసిన జిల్లా కలెక్టర్, కార్మికుల హాజరు నమోదు విధానం, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ పరిశీలన, జియోట్యాగింగ్‌తో ఫోటో క్యాప్చరింగ్ ప్రక్రియలను పరిశీలించారు. పనుల వద్ద కార్మికుల హాజరు సరైన రీతిలో నమోదు చేయాలని, ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు సముచిత ఉపాధి కల్పించడమే లక్ష్యమని, ప్రతి అర్హుడికి పని దొరికేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, లబ్ధిదారులకు వీలైనంత త్వరగా గృహాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.తదుపరి నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలందరికి నాణ్యమైన మెరుగైన వైద్యం అందే విధంగా వైద్యులు అందరు కూడా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘువరన్, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈపీఆర్ లక్ష్మణ్ రావు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల విద్యాశాఖలో అవినీతి జలగలు

-15వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యాశాఖ అధికారి రవికుమార్, రికార్డు అసిస్టెంట్ చంద్రమౌళి

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్08.(తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లాలో ఏసీబీ వలలో గూడూరు మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్, మరో ఉద్యోగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయోధ్యాపురం రికార్డ్ అసిస్టెంట్ గొడిశాల చంద్రమౌళి లను, (ఏసీబీ) అధికారి లంచం తీసుకుంటుండగా రంగేహస్తాల్లో పట్టుకున్నట్లు సమాచారం. ఫిర్యాదు మేరకు నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. వివరాల్లోనికి వెళితే, గూడూరు మండలం గుండెంగా గ్రామ శివారు వాగ్య తండాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు దయ్యాల రవీందర్, ఏప్రిల్ 30వ తేదీన రిటర్మెంట్ కానున్నారు. ఈ నేపథ్యంలో దయ్యాల రవీందర్ సర్వీస్ బుక్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం తన ఫైలును హైదరాబాద్ ఆడిట్ కార్యాలయానికి పంపాల్సిన అవసరం ఉంది. వీటిని పంపియడానికి నలభై వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. అంత మొత్తాన్ని నేను ఇవ్వలేనని పలుమార్లు బ్రతిమిలాడగా, చివరకు ఎంఈఓ రవికుమార్ నాకు పదివేలు, అయోధ్యాపురం రికార్డు అసిస్టెంట్ కు ఐదు వేల రూపాయలు కలుపుకొని, మొత్తం పదిహేను వేల రూపాయలను రికార్డు అసిస్టెంట్ గొడిశాల చంద్రమౌళి కి ఇవ్వాలని సూచించారు. వీరికి డబ్బులు ఇచ్చి పని చేయించుకోవడం ఇష్టం లేక, మనస్థాపానికి గురి అయిన దయ్యాల రవీందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గతంలో ఆయన విద్యార్థులకు చేసిన సేవలను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును సైతం విద్యాశాఖ నుండి పొందారు. తదానందరం ఏసీబీ అధికారులను కలిసి వారి వ్యూహం ప్రకారం వారు ఇచ్చిన నగదును బుధవారం రోజున ఉదయం అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరిరువురికి లంచాన్ని సమర్పించుకున్నాడు. ఆ వెనువెంటనే సిబిఐ డీఎస్పీ సాంబయ్య, అధికారులు కలిసికట్టుగా గూడూరు మండల విద్యాధికారి, అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జింజిరాల రవికుమార్ ను, అదేవిధంగా స్కూలు రికార్డు అసిస్టెంట్ గొడిశాల చంద్రమౌళిని ప్రత్యక్షంగా పట్టుకున్నారు. తధాంతరం ఏసీబీ అధికారులు ఇచ్చిన నోట్లను పూర్తిగా పరిశీలించిన తరువాత, రిటైర్మెంట్ ఎస్జిటి ఉపాధ్యాయుడు దయ్యాల రవీందర్ వద్ద లంచం తీసుకున్నట్టు రుజువైందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అనంతరం అధికారులు వారిని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో అయోధ్య పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి దగ్గర కూడా దరిదాపు 65 వేల రూపాయల లంచం తీసుకున్నట్లు పక్కా సమాచారం. అంతేకాకుండా గత రెండు సంవత్సరముల నుండి కాంప్లెక్స్ నీతులు ఎంఆర్పి నిధుల సమాచారం ఇవ్వకుండా, గూడూరు మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్ ఈ నిధులను సహా చేసినట్టు వినికిడి, మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అయోధ్యాపురం గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన సమయంలో, గ్రామ కార్యదర్శి అజ్మీర కోటేశ్వరరావు, జింజిరాల రవికుమార్ లు, గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగం విషయంలో కూడా ఇతని హస్తము ఉన్నదని గ్రామస్తులు నిశితంగా చర్చించుకుంటున్నారు. వీటిపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని, కూడా అయోధ్యాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారని సమాచారం. అదేవిధంగా మీ పనులను అధికారులు చేయకుండా, మీ వద్ద నుండి డబ్బులకు డిమాండ్ చేసినట్లయితే, ఎలాంటి అనుమానం లేకుండా మమ్మల్ని సంప్రదించాలన, మా టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి, అలాగే ఏసీబీ సాంబయ్య డిఎస్పి సెల్:- 91453 88912 నెంబర్ కి ఎల్లవేళలా ఫిర్యాదు చేయాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ డిఎస్పి సాంబయ్య ఇన్ స్పెక్టర్ లు ఎల్. రాజు, ఎస్. రాజు, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి వైద్య సేవలు అమోఘం





-కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

పీడియాట్రిక్ మెటర్నిటీ వార్డుల నిర్వహణపై హర్షం వ్యక్తం చేసిన కమిషన్ బృందం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి కమిషన్ సభ్యులు నేడు సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ (చిన్నారుల) మెటర్నిటీ (ప్రసూతి) వార్డులను కమిషన్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసింది. అక్కడి వైద్య ప్రమాణాలు, మెరుగైన వసతులు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల చైర్మన్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. పర్యటన విశేషాలు: సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని వార్డులు అత్యంత పరిశుభ్రంగా ఉండటం కార్పొరేట్ ఆసుపత్రులకు సమానంగా వైద్య పరికరాలు అందుబాటులో ఉండటాన్ని కమిషన్ అభినందించింది. పీడియాట్రిక్ వార్డులో చిన్నారులకు అందుతున్న ప్రత్యేక చికిత్సలను, నియోనేటల్ కేర్ యూనిట్‌ను పరిశీలించిన చైర్మన్, వైద్యులు సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. రోగుల ఫీడ్ బ్యాక్: ప్రసూతి వార్డులోని బాలింతలతో చైర్మన్ సభ్యులు ముఖాముఖి మాట్లాడారు. డాక్టర్ల పర్యవేక్షణ, ఉచిత మందుల పంపిణీ ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని రోగులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇక్కడ చిన్నారుల ఆరోగ్యానికి రక్షణకు పెద్దపీట వేయడం అభినందనీయం. ముఖ్యంగా మెటర్నిటీ పీడియాట్రిక్ వార్డుల నిర్వహణ అత్యున్నత ప్రమాణాలతో ఉంది. సింగరేణి యాజమాన్యం వైద్య బృందం తమ బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తున్నారు. ఇలాంటి మెరుగైన సేవలే భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆశిస్తున్నాను," అని చైర్మన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి తో పాటు కమిషన్ సభ్యులు, ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) కిరణ్ రాజ్ కుమార్, ఏసీఎంవో ఉష ,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ అవినాష్, సైకియాట్రిస్ట్ విశ్వమేది , పెడియాట్రిసియన్ అజయ్ భోంస్లే, హెల్త్ ఆఫీసర్ లలిత ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలందించిన వైద్యుల కు గౌరవం

-ప్రతిభకు పురస్కారాలు భారీగా పెరిగిన ఓపీలు,అందుబాటులో అత్యాధునిక పరికరాలు ఆధునిక సేవలు
-ప్రవేట్ కి దీటుగా ప్రభుత్వ దవాఖాన
-పెరుగుతున్న సాధారణ కాన్పులు
-ప్రవేట్ లో తగ్గిన కాన్పుల సంఖ్య
-ప్రసూతికి ప్రభుత్వ దవాఖాన లే కావాలంటున్న గర్భిణులు
-ఉత్తమ వైద్యసేవలకు వరించిన 'బెస్ట్' అవార్డులు





పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది. దవాఖానల్లో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తున్నది. అందరికీ ఆరోగ్యం ముఖ్యం. అనారోగ్యపాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల విధి. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు వైద్యులు. అలాంటి వైద్యులు నిజంగా ఆ దేవుడితోనే సమానం.సర్కార్ దవాఖానాల్లో సౌలత్ సూపర్ ఒకప్పుడు సర్కారు దవాఖాన అంటే చిన్న చూపు. అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది.సౌకర్యాలు లేక పేదలు సైతం వైద్యం చేయించుకునేందుకు జంకేవారు. రాష్ట్రంలో సర్కారీ దవాఖానాల తీరు మారుతోంది. పెద్దాసుపత్రులు పేదలకు అండగా నిలుస్తున్నాయి. లక్షలు ఖర్చయ్యే అరుదైన సర్జరీలకు సైతం పైసా వ్యయం లేకుండా విజయవంతంగా నిర్వహిస్తూ రోగులకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నాయి. ఏటా ఇలాంటి సర్జరీలు వందల్లో చేస్తున్నారు. కరోనా కాలంలో కొంతవరకు తగ్గినా.. మళ్లీ పుంజుకున్నాయి. సర్కారీ దవాఖానాల్లో శస్త్ర చికిత్సలు ఒకప్పుడు కాన్పు అంటే భయపడే పరిస్థితి ఉండేది. గర్భిణులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రసవానికి దవాఖానలకు వెళ్లేవారు. తెలంగాణ రాక ముందు ప్రభుత్వ దవాఖానకు గర్భిణి ప్రసూతి కోసం వెళ్తే తల్లీబిడ్డ క్షేమంగా తిరిగివస్తారనే నమ్మకం లేదు. తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ దవాఖానకు వెళ్తే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి. భరించలేని ఆర్థికభారం ఉండేది. అంతేకాకుండా కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందని, ఆలస్యం చేస్తే తల్లీబిడ్డ ప్రాణాలకు ముప్పు అని అవసరం లేకున్నా సిజేరియన్లు చేసి డబ్బులు గుంజిన సందర్భాలున్నాయి. ప్రైవేట్ దవాఖానలకు వెళ్తే సాధారణ కాన్పు అన్న మాట ఉండేది కాదు. ఇప్పుడు ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ కాన్పులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అత్యవసరం అనుకుంటేనే సిజేరియన్లు చేస్తున్నారు. పేదల మన్ననలు పొందుతున్న ప్రభుత్వ వైద్య లు ఇప్పుడు ప్రతి దవాఖానలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ అరుదైన సేవలు అందిస్తున్నారు.వైద్య సేవలు అన్ని వర్గాలకు చేరువయ్యాయి. ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నది. అలాగే గర్భిణుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు . ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరుగుతుంది. వైద్యసిబ్బంది సైతం నాణ్యమైన సేవలందిస్తున్నారు. ఎనలేని సేవలకు ఎవరికీ సాటిరారు ఎంతో మందికి ప్రాణాలు కాపాడిన గొప్ప డాక్టర్ ఆపద వస్తే అన్నలా ఆప్యాయత గా పాలకరించడం మీ బాధలకు నేనున్నా నంటూ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సర్కారు దవాఖాన పేదలకు అపర సంజీవనిలా మారింది. ప్రైవేట్ హాస్పిటళ్లలో లక్షలాది రూపాయలు ఖర్చయ్యే వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందిస్తూ భరోసానిస్తున్నది. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి, సదుపాయాలు కల్పిస్తుండడంతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సదుపాయం కల్పిస్తున్నది. అందుకు ప్రభుత్వ దవాఖానే నిదర్శనంగా నిలుస్తున్నది. గతంలో అన్ని విభాగాల్లో నెలకు 30 నుంచి 40 శస్త్ర చికిత్సలు కూడా జరగని పరిస్థితి నుంచి, ఇప్పుడు రోజుకు పదుల సంఖ్యలో ఆపరేషన్లు చేస్తున్న తీరు ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పెంచుతున్నది.రోగాల బారినపడి ప్రైవేట్ దవాఖానాల్లో శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న పేదలు ఎందరో అప్పుల పాలవుతున్నారు. ఇప్పుడు అన్ని రకాల శస్త్ర చికిత్సలు పెద్ద దవాఖానలోనే లభిస్తుండడంతో ఇటు వైపు చూస్తున్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది మొదటి అవార్డ్ సూపరిండెంటంట్ కేటగిరి లో బెస్ట్ సూపరిండెంటంట్ ఉఅనస్థటిస్ట్, సివిల్ సర్జన్ రెండవ అవార్డ్ ఆరోగ్యశ్రీ కేసులలో స్టేట్ లో ప్రథమ స్థాయిలో నిలిచినందుకు మూడవ అవార్డ్ టీ -హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు పెద్దపల్లి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు.జిల్లాలో వైద్య రంగంలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులు, సిబ్బందికి తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ బెస్ట్ అవార్డులకు ఎంపిక చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో అత్యధిక నార్మల్ డెలివరీలు క్రిటికల్ కేర్ సర్జరీలు చేస్తున్న బెస్ట్ జిల్లా ఆస్పత్రిగా పెద్దపల్లి జిల్లా ఆస్పత్రి ఎంపికైంది. తదుపరి రేడియాలజీ డిపార్ట్మెంట్ తరపున ఎక్కువ స్కానింగ్స్ చేసినందుకు గాను డా. సంధ్యా రాణి అవార్డ్స్ అందుకున్నారు.జిల్లా ఆసుపత్రి ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ తాజా అవార్డులు ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ మాట్లాడుతూ.ఈ గుర్తింపు తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్‌లో మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

# మొగలితోగు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూస్ పంపిణీ

-డాక్టర్ సారంగపాణి సేవలు ఆదర్శనీయం: ఎంఈఓ గడ్డం మంజుల



కరక గూడెం ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక)

కరకగూడెం మండలం మొగలితోగు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సారంగపాణి అందించిన స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరకగూడెం మండల ఎంఈఓ గడ్డం మంజుల మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలైన కరకగూడెం వంటి ప్రాంతాలను ఎంపిక చేసి విద్యార్థుల్లో ఆత్మన్యూనత భావాన్ని తొలగించి, ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు డాక్టర్ సారంగపాణి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ, డాక్టర్ సారంగపాణి తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, అందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పద్మాపురం గ్రామ సర్పంచ్ తోలం రమేష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ సారంగపాణి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పటాని యాకూబ్ ఖాన్, ఉపాధ్యాయులు టి. సుజాత, వసంత, రామస్వామి, రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎం సి హెచ్ వద్ద సేఫ్ మదర్ హుడ్ డే







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ సందర్భంగా ఎం సి హెచ్ రామవరం వద్ద సేఫ్ మదర్‌హుడ్ డే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ రామవరం సిబ్బంది, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు బోధకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పి హెచ్ సి ఎస్) సూపర్వైజర్లు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన గర్భిణీలు (ఏ ఎం సి) ప్రసవానంతర తల్లులు (పిఎన్సి) ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారికి క్రింది అంశాలపై అవగాహన కల్పించబడింది: గర్భధారణ ముందు సంరక్షణ (ఏంటి నటల్ కేర్ ) ప్రసవ సమయంలో సంరక్షణ (ఇంట్రా నటల్ కేర్) ప్రసవానంతర సంరక్షణ (పోస్టనటల్ కేర్)పిచిపి ఎన్ డి టి చట్టం ప్రాముఖ్యత బేటీ బచావో బేటీ పడావో పథకం తల్లి ఆరోగ్యం పోషణ. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జి జి హెచ్) కొత్తగూడెం సూపరింటెండెంట్, ఎం సి హెచ్ రామవరం ప్రసూతి గైనకాలజీ విభాగం హెచ్ఓడీ, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ కొత్తగూడెం ప్రిన్సిపల్, నర్సింగ్ సూపరింటెండెంట్, పి ఓ (ఎంహెచ్ఎన్), పి ఓ (డి టి టి) ఇతర సిబ్బంది హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల్లో తల్లి శిశు ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పురోగతి సాధించబడింది. మంచి పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## ఘనంగా అయోధ్యాపురం నూతన కార్యదర్శికి సన్మానం

-పంచాయతీ కార్యదర్శిగా వేణు మాధురి
-సన్మానించిన గ్రామ సర్పంచ్ భూక్య సుహాసిని అభిరాం నాయక్



పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్08(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా వేణు మాధురి బహుదిరాలను చేపట్టారు. పదానంతరం ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. పదానంతరం పరిచయ కార్యక్రమంలో ముందుగా, అయోధ్యాపురం సర్పంచ్ భూక్యా సుహాసిని అభిరామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకటి ముక్తేశ్వర్ గౌడ్, గార్లపాటి ప్రదీప్ రెడ్డి, ముత్యం రవి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగులగాని ప్రభాకర్ గౌడ్, ఒకటో వార్డు మెంబర్ జాల మధు, ఆరో వార్డు మెంబర్ భాషికాల సింధు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భూక్య అభిరామ్ నాయక్, వంగపండ్ల యాకయ్య, మొగులగాని శివ గౌడ్, కారోబార్ కుడికాల గోపాల్, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానికి అభినందనలు

-రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-08 ( తెలంగాణ పత్రిక )



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షజిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ గారు ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి గారు నాలుగో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ కి చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

-ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లాఎస్పీ రోహిత్‌రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8



ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు.ఒక రౌండ్ టోపీ,కళ్ళజోడు,ఒక వాటర్ బాటిల్,30 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.గురించి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా, వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనూరులో సన్న బియ్యం పంపిణీ పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కొలనూరు లో ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆకస్మికంగా పరిశీలించారు. రేషన్ దుకాణానికి చేరుకుని నిల్వలు, పంపిణీ విధానం, బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రాబోయే మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయా అని స్థానిక డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంపిణీ అవుతున్న బియ్యం పరిమాణం, నాణ్యతపై స్పష్టత తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు.బియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రజలతో కూడా మాట్లాడి, వారికి సకాలంలో బియ్యం అందుతున్నాయా? డీలర్ ఏమైనా ఇబ్బంది పెడుతున్నాడా? అనే అంశాలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ స్వయంగా కొంతమంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజంగా అర్హులకు చేరాలని, ఎలాంటి అక్రమాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అన్నం గొంతులో ఇరుక్కుపోయి వృద్ధుడు మృతి

-గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారంఏప్రిల్08(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పిల్లిగుండ్ల తండా ఆమ్లెట్ ఆఫ్ :- దామరవంచ గ్రామానికి చెందిన, బానోత్ బిచ్చ తండ్రి బద్రు, వయసు 54 సంవత్సరాలు అను అతడు, వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దుర్గమ్మ పండుగ అనంతరం, మంగళవారం రోజు రాత్రి అన్నం తింటున్న క్రమంలో ఒక్కసారిగా గొంతులో అన్నం ఇరుక్కుపోయి ఊపిరాడక పోవడం వలన, వెంటనే కుటుంబ సభ్యులు సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరుకి తీసుకురాగా, అక్కడ వైద్యులు పరీక్షించి, అప్పటికే బిచ్చ మృతి చెందినారని తెలియజేశారు. ఇట్టి మృతి పై మృతుని కుమారుడు బానోతు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు ఆర్థిక సాయం



ఆత్మకూర్, ఏప్రిల్ 08: (తెలంగాణ పత్రిక)

ఆత్మకూర్ గ్రామ పంచాయతీకి చెందిన సిబ్బంది పొగకుల రాజ్‌కుమార్ ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం సర్పంచ్ తన తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. రాజ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తనుగుల సందీప్, బయ్యా కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కామారెడ్డి ,ఏప్రిల్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంనిజాంసాగర్ మండల కేంద్రంలో బ్రాహ్మణపల్లి, సుల్తాన్ నగర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# వచ్చే ఖరీఫ్‌లో 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటే లక్ష్యం





-రైతులకు సాంకేతిక సూచనలు, నాణ్యమైన మొక్కల పంపిణీపై దృష్టి
-ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం
-పంట సాగు పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి , ఏప్రిల్ 08 ( తెలంగాణ పత్రిక )

వచ్చే ఖరీఫ్ నాటికి గ్రామంలో అదనంగా 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.బుధవారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు పై నిర్వహించిన సమీక్ష సమావేశంలోజిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు.గ్రామంలో సుమారు 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల నాటడం జరగలేదని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఈ 150 ఎకరాల్లో తప్పనిసరిగా కొత్తగా ఆయిల్ పామ్ నాటేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలో ప్రస్తుతం 210 మంది రైతులు 312 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని పేర్కొంటూ, ఆయిల్ పామ్ నాటిన మొదటి మూడు సంవత్సరాల్లో మధ్యంతర పంటగా పత్తిని సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు.రైతులకు తక్కువ ఖర్చుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడానికి జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతుల అందరికీ విద్యుత్ సరఫరా కల్పించబడుతుందని, 40 శాతం వ్యయాన్ని భరించే రైతులకు బోర్‌వెల్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎకరాకు నాలుగు సంవత్సరాలపాటు సుమారు రూ.52 వేల విలువైన సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటకు మొదటి విడతగా లబ్ధి పొందిన రైతులు స్వప్న, చంద్రయ్యలకు రూ.43 వేల విలువైన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.పంట సాగులో శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటడం, నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో సాగు పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష





-ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి.
-తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి.
-మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా మరియు పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఎ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులపల్లి గ్రామంలో సిఎం రిలీఫ్ పండ్ చెక్కుల. పంపిణి

మాడ్గులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 8:(తెలంగాణ పత్రిక)

మాడ్గులపల్లి మండల కేంద్రంలోని గ్రామా పంచాయితీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమన్ని నిర్వహించరు. లబ్ధిదారులైన ఇండ్ల వెంకటయ్య కి 1,24,000, కట్ట వెంకటరెడ్డి కి 60,000, తగుళ్ల శిరీష కి 32,500 రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న, వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పేదరికంతో ఎంతో బాధపడుతున్న వారికి ఈ యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జేపీటీసీ పుల్లెంల సైదులు, మాడ్గులపల్లి గ్రామ సర్పంచ్ అర్రూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహ, కట్టా సిద్దార్థ్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ మాడ్గుల జానకిరామ్, సుధీర్, మరియు గణేష్ రెడ్డి



యాదగిరి, చలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



కామారెడ్డి ,ఏప్రిల్ 8,( తెలంగాణపత్రికా జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంగా పార్టీ గెలుపు కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసి ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన కార్యకర్తల సేవలను ఎప్పటికీ మరిచిపోమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలపరిచిన సీనియర్ నాయకులు, సర్పంచులు, మండల అధ్యక్షులు కార్యకర్తలకు మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఇదే ఐక్యమత్యాన్ని కొనసాగిస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సర్పంచ్ గజ్జల జీవన్ , డాక్టర్ విజయ్ కుమార్ జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి అవగాహన సదస్సులు




భిక్కనూరు ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏడు ఉప కేంద్రాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లుల గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో భాగంగా బస్వాపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని డాక్టర్ యేమిమ సందర్శించి గర్భిణీ స్త్రీలకు,గర్భధారణ సమయంలో కనిపించే రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి,వాపు, పిండంకదలికలు, తగ్గడం వంటి ప్రమాద సంకేతాల గురించి తక్షణ వైద్య గురించి వివరించారు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం గురించి వివరించారు, అనంతరం వారికి కావాల్సిన మందులను బస్వాపూర్ గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి ఆశా కార్యకర్తలు లక్కర్సు రజిత, అనురాధ, పద్మ, పుష్పలత, సిస్టర్ యాదమ్మ, కలిసి మందులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధరామేశ్వర స్వామి నిత్యాన్నదాన పథకానికి 15వేల రూపాయల విరాళం

-మనమరాలు జన్మదినాన్ని పురస్కరించుకొని దాతా సహకారం

భిక్కనూరు ఏప్రిల్ 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో బుధవారం భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చంద్రమౌళి గుప్త కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, శ్రీమాతా భువనేశ్వరీ అమ్మవారికి కుంకుమార్చనలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. చైత్రమాసం కృష్ణ షష్టి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా,ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు ఘనంగా కొనసాగాయి. ఈసందర్భంగా తమ మనుమరాలి జన్మదినాన్ని పురస్కరించుకుని,ఈ నెల13వ తేదీ సోమవారం నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమానికి తమవంతుగా రూ?15 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించి దేవస్థానానికి అందజేశారు. ఆరోజు అన్నదానం చిరంజీవి పేరిట నిర్వహించాలని కోరారు. దాతృత్వాన్ని చాటుకున్న సతీష్ మార్ గుప్త కుటుంబ సభ్యులను ఆలయ అనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ అభినందించారు. అనంతరం వారికి అర్చకులు కొడకండ్ల సిద్ధగిరి శర్మ తీర్థప్రసాదాలు అందజేసి స్వామి,అమ్మవార్ల ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ గుప్త దంపతులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని పూజల్లో భాగస్వామ్యమయ్యారు. భక్తి, సేవాభావంతో జరిగిన ఈకార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## కార్మికులను కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ బంటు వెంకటేశ్వర్లు

-ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీని ఆదరించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 8:(తెలంగాణ పత్రిక):-



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇంటింటికి సిపిఐ అన్న నినాదంతో ఉద్యమాలకు పోరాటాలకు చేయూతగా అందరూ ఆదరించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకొని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధహస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజం స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ నిరంకుశ నిజామును గద్దదించడానికి సాగిన మహాతర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి చేసిన 10లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ది అని వారన్నారు..ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాశి విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చింది. అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్ లు విద్య ప్రైవేటీకరణ ఉద్యోగ అవకాశాలను కల్పించకపోవడం నరిగ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా మార్చివేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికం ఘనులు చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నారని వారన్నారు. నీళ్లు నిధులు నియామకాలు కొరకు పోరాడి 1200 వందల మంది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ ఆశయాలు నేటికీ నెరవేరలేదని వారన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ గ్యారంటీలను అన్నిటిని అమలు చేయాలని వారు అన్నారు. ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల వద్దకు పోయి ప్రజల సమస్యలను తెలుసుకొని ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మీద భవిష్యత్తులో పోరాటాలు చేయవలసిన అవసరం కమ్యూనిస్టు పార్టీల మీద ఉన్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, గ్రామ కార్యదర్శి గువ్వల మట్టయ్య, దేవరకొండ చంద్రమౌళి, చిలకల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండిమొదలుకాబోతున్న ఫిజిక్స్ నేషనల్ కాన్ఫరెన్స్ ను విజయవంతం చెయ్యండి

కామారెడ్డి, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో రేపటి నుంచి మొదలై రెండు రోజులపాటు జరగనున్న నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతుందని ఫిజిక్స్ విభాగం హెడ్ డాక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ పోస్టర్లను ఫిజిక్స్ విభాగం ముందు విద్యార్థులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅడ్వాన్స్డ్ సెమీ కండక్టర్స్ మరియు ఫంక్షనల్ మెటీరియల్స్‌లి అనే అంశం పై ఈ కాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి ప్రో.యాదగిరి రావు, అతిథులుగా ఐఐసిటి ప్రధాన శాస్త్రవేత్త డా.అన్నదానం. శేష సాయినాథ్ ,ప్రో.మధుకర్,రిటైర్డ్ ప్రొఫెసర్,ఉస్మానియా యూనివర్సిటీ, ముఖ్య వక్తగా ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ ప్రో. సూర్యనారాయణలు విచ్చేస్తున్నారు అని తెలిపారు. కాన్ఫరెన్స్ అంశంపై పరిశోధనలు మరియు అభివృద్ధి కార్యకలాపాలు భవిష్యత్తు సాంకేతికతకు బలమైన పునాది వేస్తాయి, కాబట్టి ప్రస్తుత అభివృద్ధి చెందిన దశలో ఈ పరిశోధనలు జరుగుతున్న క్రమాన్ని, వచ్చిన ఫలితాలను భవిష్యత్తు అవసరాలకు వినియోగించే విధంగా ఈ కాన్ఫరెన్స్ లో చర్చలు జరుగుతాయని తెలిపారు. వివిధ విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధకులు, అధ్యాపకులు మరియు శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను, పరిశోధనల ఫలితాలను పంచుకుంటారని తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని కాన్ఫరెన్స్ లో పాల్గొని, నూతన ఆవిష్కరణ ల కొరకు జరుగుతున్న పరిశోధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలలో ఫిజిక్స్ చదువుతున్న విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్ కి హాజరు కావాలని సూచించారు. కాన్ఫరెన్స్ విజయవంతం కై అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ హరిత లక్కరాజు, అధ్యాపకులు డాక్టర్ లలిత, వైశాలి, డాక్టర్ సరిత, దిలీప్, డాక్టర్ శ్రీ మాత మరియు ఫిజిక్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ భవనాన్ని ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







-నూతన సదుపాయాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
-చిన్న ఆసుపత్రి నుంచి భారీ అభివృద్ధి
-200 నుంచి 1500 ఓపీకి పెరుగుదల
-గోదావరిఖని ఆసుపత్రి సమగ్ర అభివృద్ధి
-650 పడకలతో హెల్త్ హబ్ లక్ష్యం

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 08 ( తెలంగాణ పత్రిక )

నూతన సదుపాయాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రూ. 23 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ భవనం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మెరుగైన చికిత్స అందించగలమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ భవనం ద్వారా ప్రాంతీయ ప్రజలకు విశేష ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఈ క్రిటికల్ కేర్ సెంటర్, అందుబాటులోకి వచ్చిన సదుపాయాలు గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సిబ్బందిపై మరింత బాధ్యతను పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంచనాలకు అనుగుణంగా సిబ్బంది పని చేసి రోగులకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ క్రిటికల్ కేర్ భవనం ప్రారంభంతో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గతంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండేదని, అది అప్పటి ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ప్రారంభించబడిందని గుర్తుచేశారు. సింగరేణి, జెన్‌కో, ఎన్‌టిపిసి వంటి సంస్థలు తమ తమ ఉద్యోగులకు మాత్రమే వైద్య సేవలు అందించేవని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ప్రజల ఉద్యమం ఫలితంగా గత ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అనుమతి ఇచ్చినా, తగిన నిధులు పూర్తిగా అందలేదని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, కృషితో మెడికల్ కాలేజీకి అవసరమైన సదుపాయాలు కల్పించి ఆసుపత్రిని అభివృద్ధి చేశారని ప్రశంసించారులి. గతంలో రోజుకు సుమారు 200 మంది మాత్రమే ఓపి సేవలు పొందేవారని, ప్రస్తుతం అది రోజుకు 1500 మందికి పెరిగిందని తెలిపారు.గోదావరిఖని ఆసుపత్రి పునరుద్ధరణ, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, సదరం శిబిరాల నిర్వహణ, అంతర్గత రహదారుల శుభ్రత, ఆసుపత్రి పరిసరాల అభివృద్ధి వంటి చర్యలతో మెరుగైన వాతావరణాన్ని కల్పించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా 350 పడకల సామర్థ్యంతో మరో ఆసుపత్రి నిర్మాణంలో ఉందని, మొత్తం పడకల సామర్థ్యం 650కి పెరుగుతుందని పేర్కొన్నారు. రామగుండాన్ని ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం రామగుండం మెడికల్ కాలేజీలో పీజీ కోర్సులు కూడా ప్రారంభమై, సదుపాయాల పెంపుతో ప్రతి సంవత్సరం పీజీ సీట్ల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, డాక్టర్లు హిమబిందు, దయాళ్ సింగ్, అరుణ, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్య మైన అంశం

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఏప్రిల్ 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోనిసమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమైన అంశమని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. అంగన్వాడీ ,ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు,






పోషకాహారం, టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, అలాగే తల్లి, శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన పెంపొందించడం. కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జానారెడ్డి కుటుంబం పై అవాకులు చవాకులు పేలితే సాగర్ ప్రజలే బుద్ధి చెప్తారు

**-పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య**

మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 8:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ జానారెడ్డి కుటుంబం తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలోనూ, అటు చలకుర్తి నుంచి నేటి నాగార్జున సాగర్ నియోజకవర్గం వరకు జరిగిన అభివృద్ధిలో జానారెడ్డి కుటుంబానిది కీలక పాత్ర అని మల్లయ్య అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిన చరిత్ర వారిదని కొనియాడారు. 40ఏళ్లుగా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన జానారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం నోముల భగత్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. పదేళ్లలో మీరు చేసింది శూన్యం మీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. అభివృద్ధి చేయలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నోముల భగత్ ఇప్పుడు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు" అని నిప్పులు చెరిగారు. భగత్ వైఖరిని సాగర్ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో వారే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నిల్వనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం, స్థానిక సర్పంచ్ దశరథ నాయకులు సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో ఇరువురి అరెస్ట్

**-కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి**

కామారెడ్డి, ఏప్రిల్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఉగ్రవాయి గ్రామ శివారులో ఇటీవల జరిగిన మేస్త్రి శివశంకర్ దారుణ హత్య కేసును కామారెడ్డి జిల్లా పోలీసులు కేవలం 96 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న పాలమాకుల శ్రీనివాస్ గౌడ్, తోగరి భాగ్యలక్ష్మిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, వెల్లడించారు. కేసు నేపథ్యం: ఈ నెల 3వ తేదీన ఉగ్రవాయి గ్రామ శివారులోని రాఘవేంద్ర రైస్ మిల్ సమీపంలో శివశంకర్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో పొడిచి హత్య చేసినట్లు విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫిర్యాదు చేయడంతో దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ మరియు పురోగతి:జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సాంకేతిక ఆధారాలు నిఘా వర్గాల సమాచారం మేరకు నిందితులను గుర్తించారు. హత్యకు దారితీసిన కారణాలు: విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితుడు శ్రీనివాస్ గౌడ్, భాగ్యలక్ష్మి అనే మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడు. అయితే, మృతుడు శివశంకర్ కూడా అదే మహిళతో సన్నిహితంగా ఉండటంతో శ్రీనివాస్ గౌడ్ అసూయ పెంచుకున్నాడు. అతడిని హతమార్చాలని పథకం వేసి, ఏప్రిల్ 2వ తేదీ రాత్రి మద్యం తాగిస్తామని నమ్మించి ఆటోలో శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ కత్తితో కడుపులో పొడిచి హత్య చేశారు.




# గర్భిణీలకు సరైన వైద్య సేవలు అవసరం

**-చిన్నమదూరు సర్పంచ్ మైదం జోగేశ్వర్**

దేవరుప్పుల, ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక):

ప్రతి గర్భిణీ స్త్రీకి డెలివరీ పూర్తి అయ్యే వరకు సరైన వైద్య సేవలు అవసరమని చిన్నమదూరు గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా దేవరుప్పుల మండలం చిన్నమదుర్ పల్లె దవాఖానలో బుధవారం "సేఫ్ మదర్ హుడ్ డే" (సురక్షిత మాతృత్వ దినోత్సవం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు, పోషక ఆహారంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ జోగేశ్వర్ మాట్లాడుతూ ఒక తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భధారణ ఒక సహజ ప్రక్రియ అయినా, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదకరంగా మారవచ్చు అన్నారు. కాబట్టి ప్రతి గర్భిణీకి సరైన వైద్య సేవలు చాలా అవసరం అని డెలివరీ అయ్యేంతవరకు ప్రతి నెల చెకప్ చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మొదటి 3 నెలల్లోనే గర్భాన్ని నమోదు చేయించుకుంటు కనీసం 4 సార్లు డాక్టర్ చెకప్ చేయిస్తూ ఉండాలని ఆయన వివరించారు. అదేవిధంగా ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు క్రమంగా తీసుకోవాలన్నారు. పోషకాహారం, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు టిటి టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు నర్మద, హైమావతి, లలిత, హెల్త్ అసిస్టెంట్ భాను, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, మహిళలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ శతక పద్యాల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

ఫ్రెండ్స్ ఆల్ టుగెదర్ చారిటబుల్ ట్రస్ట్, జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో శతక పద్యాల పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో మొత్తం 142 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీఎస్ సముద్ర లింగాపూర్ పాఠశాలకు చెందిన బి. వరుణ్ తేజ్ (5వ తరగతి), జి. సహస్ర (5వ తరగతి), కే. నిహాంత్ (4వ తరగతి), వి. శ్రేష్ఠిత (3వ తరగతి) విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రశంసాపత్రాలతో పాటు ఒక్కొక్కరికి రూ.200 నగదు బహుమతి అందజేశారు ఈ సందర్భంగా గంభీరావుపేట మండల విద్యాధికారి గంగారాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖైత రాజశేఖర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి ఉపాధ్యాయులు పప్పుల శ్రీనివాస్, పోచంపల్లి పరశురాం, కే.పరశురాం, బాలకృష్ణ, మాధవి రేఖా తో పాటు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రస్ట్ వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## కెసిఆర్ క్రికెట్ టోర్నమెంటుకు స్థల పరిశీలన చేసిన బిఆర్ఎస్ నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాగణంలో మండల స్థాయి కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 10 తేదీ నుండి జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ కోసం బారస నాయకులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్బంగ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంద్యాడపు రాజు మాట్లడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ యూత్ కు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యకి, యువత ఐక్యత కు కూడా వేదికగా మారుతుందని తెలిపారు ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాట్లడుతూ యువతకు క్రీడలు ఎంతో ప్రశాంతత కు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చిలక ప్రశాంత్ మైనార్టీ మండల అధ్యక్షులు వహీద్ సీనియర్ నాయకులు నాగరపు దేవేందర్, మీనయ్య,పిట్ల బాబు వీరబోయిన సంజీవు, ఆనందం,దోసల శంకర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను భారతీయులంతా పూజించాలి



ఆత్మకూరు: ఏప్రిల్ 08,( తెలంగాణ పత్రిక):

గోమాతను భారతీయులంతా కులమతాలకు అతీతంగా పూజించి గౌరవించాలని గోమాత గౌరవ ప్రచార యాత్ర ఉమ్మడి వరంగల్ నల్గొండ జిల్లాల ఇన్చార్జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గోమాత గౌరవ ప్రచార యాత్ర బుధవారం సాయంత్రం ఆత్మకూరుకు చేరింది. గో సేవ ప్రయోజనాలను భక్తులకు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గో సేవను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గోమాత సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాలలో గో ఆరాధన దినోత్సవం సందర్భంగా గో ప్రేమికుల ద్వారా వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది అని అన్నారు. గో ఆరాధన ఉద్యమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మండలాధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, టింగిలికారి సత్యనారాయణ, ఉప్పునూతుల శంకర్ జి, నాగబండి శివ ప్రసాద్, పోలు రాజేష్ కుమార్, విజయ్ కుమార్, సాయి సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న యజమానులకు ఫోన్ లు అప్పగింత

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 8

కోటగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పోగొట్టుకున్న ఫోన్ యాజమానులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి కోటగిరి పోలీస్ స్టేషన్ నందు అనిల్ మహ్మద్ ఖాన్ రాజు ప్రకాష్ సురేష్ అనే వ్యక్తులకు వారి ఫోన్లను అప్పజెప్పడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.



## పల్లె దావకానను సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి పరిధిలోని పల్లె దవాఖాన శాబ్దిపూర్‌లో గ్రామ ఆరోగ్య, పోషణ, పారిశుధ్య దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై పల్లె దవాఖాన వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యను దృష్టిలో ఉంచుకొని, కలెక్టర్ సమక్షంలో ఒక గర్భిణీ స్త్రీకి హెమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించారు. అలాగే షుగర్ పరీక్షలకు సంబంధించిన కిట్లను పరిశీలించారు. గ్రామ జనాభా ప్రాతిపదికన గర్భిణీ స్త్రీల నమోదు పూర్తి స్థాయిలో చేయాలని, పిల్లలకు సమయానుకూలంగా టీకాలు అందించాలని సూచించారు. పోషణ, సీజనల్ వ్యాధులు, క్షయ , లెప్రసీ వంటి వ్యాధులపై గ్రామ సర్పంచ్, హెల్త్ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రవీందర్ గౌడ్ , ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు , మెడికల్ ఆఫీసర్, డీపీఓ పద్మజ , స్థానిక సర్పంచ్ , మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొనుగోడు గ్రామ యువకులకు స్పోర్ట్స్ ఆర్టికల్స్ వితరణ

-గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ ఆధ్వర్యంలో




పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్08.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం. మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్. ఆదేశానుసారం, గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ లా ఆధ్వర్యంలో, పొనుగోడు గ్రామంలోని బడి ఈడు పిల్లలను మొదలుకొని, యువకుల వరకు స్పోర్ట్స్ ఆర్టికల్స్ వితరణ చేశారు. కథానంతరం గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వస్త్ర వినయ్ కుమార్ మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలు, యువకులు అందరూ విద్యతో పాటుగా, క్రీడలలో ఆసక్తిగా పాల్గొనడం వలన ఏకాగ్రతను, శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో దోహదపడుతుందని వారు అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, వారి గ్రామాల ఉనికిని కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు. దీనివలన చదువుపై ఆసక్తి, శ్రద్ధ కలుగుతాయని చెడుపై దృష్టి సారించకుండా, మంచి నడవడికకు చూచికగా దోహదపడుతుందని తెలిపారు. నేటి బాలు రేపటి పౌరులు అనే నినాదాన్ని కలగా కాకుండా, నిజమైనదిగా సహకారం చేయవలసిందిగా, పొనుగోడు గ్రామ ప్రజలకు, మహిళకు, యువకులకు, విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ టీచర్స్ లకు 194సెల్ ఫోన్స్ చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ.. ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతులమీదుగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు 6నెలల నుండి 3సంవత్సరాల చిన్నారులు మరియు 3 సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలకు సంబంధించిన ప్రతి డాటాను ఎన్ హెచ్ టి ఎస్ మరియు పోషణ ట్రాకర్ యాప్ లలో పొందపరచుట కొరకు సెల్ ఫోన్లు టీచర్లకు అందజేయడం జరిగింది. తదుపరి ప్రాజెక్ట్ పరిధిలో గల 211అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ అందచేయడం చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ రేఖల మమత, సూపర్వైజర్స్, మిర్యాలగూడ మండలం పరిధిలోగల అంగన్వాడీ టీచర్స్ మరియు అర్బన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి అవార్డు లు





-అవార్డుల పంట పండించిన వైద్య సేవలు ఒకే జిల్లాకు పలు పురస్కారాలు...
-ఆరోగ్యశ్రీ,టి-హబ్ సేవల్లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానం...
-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం చేత 4 అవార్డులు రావడంతో పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో వేలేకరుల సమీక్షా సమావేశం నిర్వహించారు. తదుపరి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూతెలంగాణ వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అరుదైన మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యధిక అవార్డులను సొంతం చేసుకొని రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అవార్డు లు పొందిన ఘనత పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి కి దక్కింది. జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు రావడం గమనార్హం . బెస్ట్ సూపరిండెంటంట్ కేటగిరిలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ శ్రీధర్ గారు ఆరోగ్యశ్రీ కేసులలో రాష్ట్రంలో ప్రథమ స్థాయిలో నిలిచినందుకు మరో అవార్డు, టీ హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు గాను మరో అవార్డు సొంతం కావడంతో ఈ అవార్డులను జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ కొండా శ్రీధర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డామోదర రాజనరసింహ చేతుల మీదుగా మంగళవారం అందుకోవడం జరిగింది అలాగే రేడియా లజీడిపార్ట్మెంట్ తరపున ఎక్కువ స్కానింగ్స్ చేసినందుకు డాక్టర్ సంధ్యా రాణి అవార్డు అందుకోనున్నారు. జిల్లా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కడం పట్ల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తంచేశారు.పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సేవలు మొత్తం ఓ పి 3 లక్షలు కగా ఇన్ పేషంట్లు 24 వేల మందికీ వైద్య సేవలు అందించడం జరిగింది అందులో ఆర్తో పెడిక్ సర్జరీలు 780 , జనరల్ సర్జరీలు 1020,కంటి విభాగము సర్జరీలు 2520,చెవి, ముక్కు ఄ గొంతు సర్జరీలు 360, డెంటల్ సర్జరీలు 4800,మొత్తం డెలివరీలు 2400,ఫిజియోథెరఫి 9600,ల్యాబ్ పరీక్షలు 3,60,000, అల్ట్రా సౌండ్ స్కాన్లు 25200,ఇ సి జి 9600,2 డి ఎకో 3060, ఌ రే 24,000,టిఫ్ఫ స్కానింగ్ 1800,ఆరోగ్య శ్రీ సేవలు 3000 మరియు సూపర్ స్పెషాలిటీ సేవలు ఆర్తో స్కోపిక్ 4,ల్యాప్రోస్కోపిక్ గాల్ బ్లాడర్ / అప్పెండిక్స్ శస్త్రచికిత్సలు 40,యూరాలజీ శస్త్రచికిత్సలు 6,రూట్ కెనాల్ చికిత్సలు 130,నవజాత శిశువుల ఫెలోషిప్ 50,కళ్లకు లేజర్ చికిత్స 200,డయాలిసిస్ సేవలు 5400 మరియు ఇప్పటి వరకు 800 మందికి పైగా పుట్టిన పిల్లలకు నవ జాతి శిశు కేంద్రం ద్వార చికిత్స అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక, కొండపాక, లస్మక్కపల్లి అంగన్వాడి సెంటర్లలో ఘనంగా సాగిన శ్రీమంతాలు,అక్షరాభ్యాసం,అన్నప్రాసనలు

-ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచులు...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 8( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం అన్ని గ్రామాలలో విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే ను అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. వీణవంక, కొండపాక, లస్మక్కపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించగా, ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, దాట్ల వీరస్వామి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ లు హాజరయ్యారు. వీణవంక లో నాలుగు అంగన్వాడి సెంటర్లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సెక్టర్ సూపర్వైజర్ శ్యామలాదేవి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల,బాలింతల, ప్రీ స్కూల్ పిల్లల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసిందని, ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో చిన్నారులకు ఏర్పడేఆరోగ్య సమస్యలు గుర్తిస్తూ, సలహాలు సూచనలు చేస్తూ, చిన్నారుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా, నెల నెలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, పిల్లల్లో పుట్టినప్పటి నుండి ఎత్తు, బరువును గమనిస్తూ, తక్కువ బరువు పుట్టిన వారికి పిల్లలకు బాలామృతం ప్లస్ అందిస్తూ, అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, బాలామృతం, కురుకురేలు, పోషకాలు కలిగిన అన్నం అందజేస్తూ, మహిళల పట్ల, చిన్నారుల పట్ల ఆరోగ్య సంరక్షణ కేంద్రాలుగా అంగన్వాడి కేంద్రాలు వర్ధిల్లుతున్నాయన్నారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు అలనా - పాలనా కేంద్రాలుగా ఉన్నాయని, గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు జరపడం, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనాలు జరపడం పండుగలాగా జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రిటైర్డ్ టీచర్లు, పిహెచ్ వైద్యులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## 30 క్వింటాళ్లు రేషన్ బియ్యం పట్టివేత



దేవరుప్పుల, ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక)

మండలం లోని ధరావత్ తండా గ్రామంలో బుధవారం అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని దేవరుప్పుల పోలీసులు, డి టి సి ఎస్ అధికారులు దాడులు జరిపి పట్టుకున్నారు. ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన ధరావత్ రాజేష్ అనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేశాడని పక్క సమాచారంతో అధికారులు వెళ్లి దాడులు జరిపారు. గ్రామానికి చెందిన భూక్య రాములు ఇంట్లో అక్రమంగా రాజేష్ అనే వ్యక్తి నిల్వ చేసిన 30 క్వింటాళ్లు రేషన్ బియ్యాన్ని దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్, జనగామ డిటిసిఎస్ లు లచ్చు నాయక్, ఇట్టబోయిన శ్రీనివాస్ లు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా దాడి జరిపి పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక రేషన్ డీలర్ కున్సోత్ లక్ష్మికి అప్పగించారు. ధరావత్ రాజేష్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ రాజేష్ అనే వ్యక్తి బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తో అక్రమానికి పాల్పడ్డట్టు ఆయన వివరించారు. మండలంలో ఇంకా ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పినపాక పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 8.

పినపాక గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ అలివేలు ఆధ్వర్యంలో నాయకులు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.30 లక్షల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, అందులో రూ.17 లక్షలతో పాఠశాల ప్రహరి గోడల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సంస్థల బలోపేతం లక్ష్యంగా ఈ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాల ప్రహరి గోడల నిర్మాణం ద్వారా విద్యార్థులకు భద్రత కల్పించడమే కాకుండా, పాఠశాల పరిసరాలు మరింత సురక్షితంగా మారనున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువత కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు కోడిరెక్కల సాయికుమార్, యాకుబ్ పాషా, కొమ్మినేని మహేష్, ఆత్మకూరి సతీష్, రెబ్బల పురుషోత్తం పాల్గొన్నారు.

# ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణి

**-ఎలిగేడు లో 14 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**
**-సర్పంచ్ కప్పల ప్రవీణ్**

ఎలిగేడు ఏప్రిల్ 8 ( తెలంగాణ పత్రిక )

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అనారోగ్యం బారిన పడుతూనే ఉంటారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు అయితే ఇంటికి సమీపంలోని వైద్యుడికి చూపించుకుంటాం. ఆ వెంటనే ఆరోగ్యం కుదుటపడుతుంది. కానీ ప్రస్తుతం దేశంలో అత్యధిక శాతం మంది వివిధ ప్రమాదకర క్యాన్సర్ల బారిన పడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా చాలా మందిని వేధిస్తోంది క్యాన్సర్. మరీ ముఖ్యంగా మహిళలు గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యతో చాలా మంది మహిళలు మృత్యుఒడికి చేరుతున్నారు. 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకాలు వేయించాలని తెలిపారు. బాలికల ఆరోగ్యం కోసం ఎంతో అవసరమైన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని బాలకల ఆరోగ్య రక్షణలో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా ఎంతో ముఖ్యమైనదని వెల్లడించారు. హెచ్‌పీవీ అనే వైరస్ వల్ల గర్భాశయ సెర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. టీకా వేసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ సెర్వికల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ హెచ్‌పీవీ టీకా సురక్షితమైనదని, ప్రపంచ వ్యాప్తంగా వైద్య నిపుణులు సూచిస్తున్న సమర్ధవంతమైన రక్షణాత్మక టీకాలలో ఒకటని పేర్కొన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ ను గురువారం రోజున ఉదయం 10:30 గంటలకు ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా వెయ్యనున్నారని 2011, 2012 సంవత్సరంలో జన్మించిన ఆడపిల్లలు సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ కప్పల ప్రవీణ్ తెలిపారు.




## ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ



కామారెడ్డి , ఏప్రిల్ 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ బుధవారం కామారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ లో విరాళాల సేకరణ రెండో రోజు సందర్భంగా ప్రజా పోరాటాల కోసం నిత్యం సిపిఐ పోరాడుతుందని పేద మధ్యతరగతి ప్రజల కోసం నిత్యం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు అదేవిధంగా సామాన్యులు జీవించే హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆమె అన్నారు కార్మికుల విద్యార్థుల కర్షకుల మేధావుల గొంతులను ప్రశ్నించే గొంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నారని ఆమె అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగులకు విద్యార్థులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆమె అన్నారు ప్రజా సమస్య పరిష్కరించుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె కింద రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ నాయకులు ప్రవీణ్ సాయిలు ఆముదాల గంగాధర్. ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తూన్న కాంగ్రెస్ సర్కార్

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట తెలంగాణ ఏప్రిల్ 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడినటువంటి ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసేటటువంటి క్రమంలో ప్రతి పేదవాడి కళ అయిన సొంతింటి కలను పరిపూర్ణం చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి దాని లబ్ధిదారులకు పూర్తి చెల్లింపులు చెల్లించి గృహప్రవేశాలు సాగుతున్న తరుణంలో ఈరోజు కొత్తపల్లి గ్రామంలో గృహప్రవేశం కావడం జరిగింది అని తెలిపారు ఈకార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బుచ్చెల్లి బాలరాజ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ఆజం కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎలుక రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దూరి గణేష్ గౌడ్ ఈదుల్ ఎలుక మహేష్ వేశాల వెంకటి గంధ్యడపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కామారెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు

కామారెడ్డి, ఏప్రిల్ 08,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రస్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలకు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కళాశాలలో ప్రిన్సిపాల్ అభినందనకళాశాలలో అథ్లెటిక్స్ 1500 మీటర్ల పరుగు పందెం, అండర్-20 విభాగంలో బీస్సీ బీజెడ్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.జ్ఞానేశ్వర్, 1500 మీటర్ల పరుగు పందెం, పురుషుల విభాగం నుంచి బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంశీ, జావెలిన్ త్రో అండర్-20 విభాగంలో బీఎస్సీ బీజెడ్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సాయి రోహిత్, జావెలిన్ త్రో పురుషుల విభాగంలో బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఇన్చార్జి పీడీ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 11, 12 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో పాల్గొంటారు ఈ పోటీలలోను తమ ప్రతిభను కనపరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.



## ఉపాధ్యాయురాలు దేవా దేవికి ఘన సన్మానం

**-ఘనంగా సన్మానించిన గూడూరు మేజర్ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 08. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం చంద్రు గూడెంలోని, ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు సిద్దబోయిన దేవాదేవి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల్గొని, ఘనంగా శాలువతో సత్కరించిన గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్. తదానంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలుగా విద్యార్థినీలకు చదును చదువు నేర్పే గురువుగానే కాకుండా, వారికి తోడు నీడగా ఉంది వారి యోగక్షేమాలను ఎప్పటికీ అప్పుడు తెలుసుకుంటూ ఒక అమ్మలా ఆదరించిన మీ పేరు అభినందనీయమని, సిద్ధబోయిన దేవా దేవిని, గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అభినందించారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక):



మండలం లోని సీతారాంపురం గ్రామానికి చెందిన దివంగత విఆర్ఏ ఖాజాబీ చిన్న కుమారుడు, బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ యువజన నాయకులు మహ్మద్ నజీర్ మియా-కరిష్మా వివాహ వేడుకలకు బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ జిసీసీ చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్, దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏల సుందర్, నర్రా సోమశేఖర్, మహ్మద్ యాకుబ్ పాషా, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ.వెంకన్న, వీరచారీ,పైండ్ల రవి, మండల యూత్ ఉపాధ్యక్షులు యాకూబ్, గ్రామ పార్టీ కార్యదర్శి ఆవుల వీరన్న, గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాకూబ్ పాషా, వార్డు సభ్యులు ఆఫీజా, దూడల కొమురయ్య, పార్టీ సీనియర్ నాయకులు గరిడె నరసింహా, కట్కూరి నర్సయ్య, బురాన్, లచ్చన్న, ఖాజాబీ గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరితోట గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం



ఎలిగేడు, ఏప్రిల్08, (తెలంగాణ పత్రిక)

ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామంలో బుధవారం రోజున రూ.5 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గోపగోని శంకరయ్య ఇంటి నుండి పూరెల్ల మల్లేశం వరకు అలాగే గోపగోని శంకరయ్య ఇంటి నుండి దామ ఎల్లయ్య ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణం పనులను సర్పంచ్ శైలజ, ఉపసర్పంచ్ రాయమల్లు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి అనేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. పాల్గొన్నవారు ఉపసర్పంచ్ రాయమల్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు తిరుపతి యాదవ్, వార్డు సభ్యులు పూరెల్ల మల్లేశం, ఆషాడపు దాసు, కోట సాగర్, కాంగ్రెస్ నాయకులు పెద్దపెల్లి దేవరాజు, ముత్యం శంకరయ్య, కందుల కొమురయ్య, రంగు కొమురయ్య, చీకటి సంపత్, నరేష్, సది తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు
# ఉద్యోగ విరమణ మహోత్సవం



**-ఘనంగా సిద్ధ బోయిన దేవా దేవి కి సన్మానం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 08. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు సిద్దబోయిన దేవాదేవి, ఉద్యోగ విరమణ సందర్భంగా, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా డి. డి. దేశిరాం మాట్లాడుతూ. విద్యా అనేది మనందరిని ఒక చోటుకి చేర్పించేది. అందుకే ఈనాడు దేవా దేవి ఈ స్థాయిలో గొప్పగా పదవీ విరమన పొందుతున్నారంటే దానికి కారణం విద్య అనే సగర్వంగా చెప్పుకోవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ విద్య పట్ల, మన పిల్లల పట్ల, విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించకుండా, మన శక్తి మేరకు పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసాన్ని, ఉద్యోగ విరమణ పొందేంతవరకు అందించాలని తెలియజేశారు. విద్య ద్వారానే ఏదైనా సాధించొచ్చు అని ఈ సభను ఉద్దేశించి గౌరవ డి.డి. దేశి రామ్ వ్యాఖ్యానించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. అమృత, స్టాంప్ సెక్రెటరీ శ్రీలత, ఏటీడబ్ల్యూఓ. భాస్కర్, ఏ సి ఎం ఓ. రాములు, వీరయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బిక్షపతి, ప్రభాకర్, గత హెచ్‌ఎం. సాయిబాబా, పాఠశాలల ఉపాధ్యాయులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం

దేవరుప్పుల, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక):



మండలం లోని సీతారాంపురం గ్రామ వీ.ఆర్.ఏ క్రీ.శే. మహమ్మద్ ఖాజాబీ 2వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుటుంబ సభ్యులు గ్రామంలో ఉన్న అనాధ వృద్ధ ఆశ్రమం (ప్రేమ సదనం)లో వృద్ధులకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మారోజు బ్రహ్మాచారి, మారోజు సంతోష్, కుటుంబ సభ్యులు యాకూబ్ పాషా, ఆసియా, నజీర్ మియా, ఖాజాబీ సోదరి "హనుమకొండ, భువనగిరి సహృదయ స్వచ్ఛంధ సంస్థ"నిర్వాహకులు యాకూబీ,చోటు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ మీటింగ్ కు హాజరైన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

కామారెడ్డి ,ఏప్రిల్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బుధవారంతెలంగాణ అసెంబ్లీలో జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ మీటింగ్ లో కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.పియుసి కమిటీ చైర్మన్ ఉ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.కమిటీ సభ్యునిగా ఈ సమావేశానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరయ్యారు.ఈ సమావేశంలో ఇతర ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ అసైన్డ్ భూమిని పేదలకు పంచాలి

హనుమకొండ, ఏప్రిల్, 08 (తెలంగాణ పత్రిక)

జిల్లాఅయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామం లో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాపూర్ గ్రామ రైతులు, పేదలు ధర్నా నిర్వహించారు . ఈ ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బుధవారం హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చట్టవిరుద్ధంగా అసైన్డ్ భూములను కొందరు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో పేదల అసైన్డ్ భూములను భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని, వాటిని అధికారులు రద్దు చేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను నుండి భూమిని స్వాధీన చేసుకోవాలని అన్నారు. అట్టి అసైన్డ్ భూమిని తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ లో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు.భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు ఉపయోగించి కేసులు నమోదు



చేయాలని,భూకబ్జాదారుల కొమ్ము కాస్తూ వారికి సహకరించిన రెవెన్యూ అధికారుల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, అలువాల రాజు, పద్మ, మాలోతు శంకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి శ్రీకారం అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే

వరంగల్ ఉమ్మడి జిల్లా ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం 60వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లిలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో వడ్డేపల్లి అభివృద్ధి కోసం ఎలాంటి కృషి జరగలేదని, ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. దవాఖాన, స్మశాన వాటిక, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని దశలవారీగా చేపట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో రాజకీయ పక్షపాతం ఉండదని, అన్ని డివిజన్‌లలో సమానంగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. **BJP, BRS** పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులపైనా ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని



తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధికి సరైన సహకారం అందలేదని విమర్శించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే ప్రతి డివిజన్‌కు సమపాళ్లలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేశామని తెలిపారు. పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన వడ్డేపల్లి, శాయంపేట, సోమిడి ప్రాంతాలను నగరంలోని ప్రధాన కాలనీలకు దీటుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి విష సంస్కృతికి నిదర్శనం: వాసిరెడ్డి భాస్కరరావు

ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ టీఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా నేత వాసిరెడ్డి భాస్కరరావు విలేకరులతో మాట్లాడుతూ. ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలతో కలిసి దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి పై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినదని రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయం పైకి వెళ్లడం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. ప్రజా గళంగా నిలిచే పత్రిక ఆంధ్రజ్యోతి అని అనేక సందర్భాలలో టీడీపీ నేతలను సైతం ఎత్తిచూపడంలో వెనుకడలేదని, అలాంటి పత్రిక ఎవరు తొత్తు కాదని తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ను సృష్టించుకున్నా అలాంటి సంస్థ పై వైసీపీ బెదిరింపులు పనిచేయవు, రాజధాని అమరావతి పై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతికి సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని అన్నారు. అలాగైతే ప్రతినిత్యం తప్పుడు ప్రచారాలు బూటకపు వార్తలు రాసే సాక్షి పత్రిక సంస్థని తెలుగు రాష్ట్రాల్లో తరిమికొడతాం అని హెచ్చరించారు, మావిగాన్ జగన్ రెడ్డి, కనుసందాల్లో



లక్ష్మీపార్వతి మీడియా ముందు ఎన్టీఆర్ గారిని చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని, నోటికొచ్చినట్లు మాట్లాడుతుందని, ఎవరో దుండగులు మహిళలపై చేసిన అరాచకాలను టిడిపి కార్యకర్త అని పూయడం విడ్డూరంగా ఉందని విచారణలో తేలితే ఎవరికైనా కఠిన శిక్ష చంద్రబాబు ప్రభుత్వంలో ఉంటుందని తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసన్నారు, ఆంధ్రాలో వైసీపీ పాలనలో రౌడీ మూకలు చట్టాన్ని చేతిలో పెట్టుకుని ఇలాంటి దాడులకు తెగబడినది విషయం విదితమే వైసిపి గుండాలు తెలంగాణ రాజధాని హైదరాబాదులో ఈ సంఘటనలు తెలంగాణ ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ కట్టుదిట్టం చేసి పునరావృతం కాకుండా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు, వైసీపీ నేతలు ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే తెలుగు ప్రజలు తిరగనివ్వరు అని అన్నారు, ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ దాడిని అన్ని వర్గాల ప్రతిపక్ష పార్టీలు ఖండించాలి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, చల్లగుండ్ల రమేష్, మద్దినేని శ్రీనివాస్ నాగండ్ల యాదయ్య, తదితరులు ఉన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం

ఖమ్మం ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో



హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్రస్థాయి "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ వ్యవస్థ బలోపేతం, సమాజ సేవలో ఆయన చేసిన విశేష కృషికి ఈ పురస్కారం లభించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈరోజు 2025 హెచ్ డబ్ల్యూ ఓస్ (వసతి గృహ సంక్షేమ అధికారులు) బ్యాచ్ తరపున కోటపాటి రుక్మారావు ని హృదయ పూర్వకంగా అభినందిస్తూ వారిచే కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించడం జరిగింది. వారి సేవా స్ఫూర్తి సమర్థ నాయకత్వం, సమాజాభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం యువతకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్. రమేష్, కే. నరేందర్, కే. నరేష్ , సిహెచ్. హనుమంతరావు, ఈ.కృష్ణంరాజు, ఎస్. రాజేశ్వరరావు, పి. శ్రీను బాబు, కే. వెంకటేశ్వర్లు, కె. రామకృష్ణ, పాత్రికేయులు పాగ యోనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడింది.

## జె ఎస్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గా ఎం డి ఆదిల్, ప్రధాన కార్యదర్శిగా పోశాలబిక్షపతి గౌడ్





వరంగల్ ఉమ్మడి జిల్లా ఏప్రిల్ 8 (తెలంగాణ పత్రిక)

హనుమకొండ, ఏప్రిల్ 08: ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం హనుమకొండ యందు జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజునా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎం డి ఆదిల్ ను అధ్యక్షులు గా,ప్రధాన కార్యదర్శి గా పోశాల బిక్షపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎం డి ఆదిల్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జె ఎస్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి జర్నలిస్ట్ మిత్రులకు ఏ ఆపద వచ్చిన ముందు ఉండి కొట్లాడతానని, పాత్రికేయ మిత్రుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తాను అన్నారు.

## యవ్వన అమ్మాయిలకు హెచ్ పి వి టీకా

ఎలిగేడు, ఏప్రిల్08, (తెలంగాణ పత్రిక)




మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్ల వయసు నిండిన ప్రతి ఆడపిల్లలకు గర్భాశయం ముఖద్వారం క్యాన్సర్ రాకుండా నివారణ కొరకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను గురువారం రోజున అనగా 09. 04. 2026 రోజున ఉదయం 10:30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2011, 2012 సంవత్సరంలో జన్మించిన ఆడపిల్లలకు Hpv టీకా వెయ్యనున్నారని ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్ తెలియజేస్తూ ప్రతి ఒక్కరు దీనిని సతియోగం చేసుకోవాలని కోరారు.

## దానవాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

-రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఏప్రిల్08, (తెలంగాణ పత్రిక)

ఖమ్మం రూరల్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాథ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తల్లంపాడు వద్ద అమ్మ హోటల్ కు శ్రీకారం తల్లంపాడు వద్ద ప్రధాన రహదారి వెంట నూతనంగా అమ్మ హోటల్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నమ్మకం, నాణ్యతలో ఇప్పటికే పేరొందిన అమ్మ హోటల్.. ఇక్కడ కూడా అంతే విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## వేము అజరయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దాసరి శ్రీను

ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామ వాస్తవ్యులు వేము అజరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు వారు దశదిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొని వేము అజరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ వేము అజరయ్య ఒక నిబద్ధత కలిగిన మహా నేత అందరిని కలుపుకునే మనస్తత్వం కలిగిన మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వారి మరణం గ్రామానికి మండలానికి తీరని లోటు ఈ సందర్భంగా దాసరి శ్రీను వారి కుమారుడు వేము కృష్ణ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్ పాగ యోనా, బొళ్ళు సైదులు తదితరులు పాల్గొని అజరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## హెచ్ ఎల్ బి మ్యాపింగ్ త్వరితంగా పూర్తి చేయాలి

-కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ,ఏప్రిల్, 08



హనుమకొండ జిల్లాలో త్వరలో చేపట్టనున్న జనగణన సంబంధించి గురు శుక్రవారాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్‌ఐసీ హాలులో జనగణనకు సంబంధించి జిల్లాలో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల తయారీ, మ్యాపింగ్ చేయడం గురించి తహసిల్దార్లకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జన గణనకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పై ఇప్పటికే అవగాహన కల్పించామని, మ్యాపింగ్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఓ రామ్ దయకర్ రెడ్డి, జనగణన అధికారి సతీష్, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143